
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 286 | శుక్రవారం 12-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## గృహిణులు దేశ నిర్మాతలు..

- ఇంటి పనిని తక్కువగా చూడలేం..
- వారి సేవలు వెలకట్టలేనివన్న సర్వోన్నత న్యాయస్థానం
- నైపుణ్యం లేని పనిగా భావించడం సరికాదు..
- వారికి నెలకు రూ.30,000 పరిహారం చెల్లించాల్సిందే: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ

దేశంలో గృహిణుల శ్రమపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గృహిణులు దేశ నిర్మాతలు అని, వారు చేసే పనికి కనీసం రూ.30,000 పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణించినా, వైకల్యం సంభవించినా నెలకు కనీస పరిహారం కింద ఈ మొత్తం చెల్లించాలని సూచించింది. సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ సంజయ్ కరోల్, కే కోటిశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా మరణించినా లేదా వైకల్యం సంభవించినా బాధితుల ఆదాయం వంటి వివరాల ఆధారంగా కూడా ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం అందిస్తాయి.ఈ నేపథ్యంలో ఒక కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణిస్తే బాధితులకు నెలకు రూ.30,000 పరిహారం అందించాలని ఆదేశించింది.

-మిగతా 2 లో

## రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి


### ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

- 7 కారిడార్లలో రూ. 38,595 కోట్లతో మెట్రో విస్తరణ ప్రతిపాదనలు
- ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణానికి ఒకేసారి అనుమతులు
- హైదరాబాద్-అమరావతి-బందరు పోర్టు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేకు విజ్ఞప్తి
- గోదావరి జలాల వినియోగంపై మహారాష్ట్రతో చర్చలకు కేంద్రం సహకరించాలి
- వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభంపై ప్రధానితో సీఎం ముఖ్య చర్చ
- ఐఐఎం ఏర్పాటుకు 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్రం సిద్ధం

తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీని కోరారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్--అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే, గోదావరి జలాల వినియోగం, వరంగల్ విమానాశ్రయం, ఐఐఎం ఏర్పాటు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి కేంద్ర అనుమతులు, సహకారం కోరారు.

2 లో





## అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 11 : రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి,

-మిగతా 2 లో



## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కనగల్‌లో హ్యాం రోడ్లకు శంకుస్థాపన, బహిరంగ సభ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం

నల్లగొండ

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం నెల 17న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను

-మిగతా 2 లో



## నైరుతి మందగమనం

- కేరళ తీరాన్ని తాకిన తర్వాత నైరుతి రుతుపవనాల వేగంలో మార్పు
- ప్రారంభంలో బలంగా ఉన్న రుతుపవనాల పురోగతి తర్వాత మందగింపు
- మధ్య, పశ్చిమ, వాయవ్య ప్రాంతాల్లో వర్షాల కోసం కొనసాగుతున్న ఎదురుచూపులు
- అరేబియా--బంగాళాఖాతంలో అల్పపీడనాల లోటే ప్రధాన కారణమని స్కైమెట్ అంచనా
- వాతావరణ వ్యవస్థల బలహీనతతో రుతుపవనాల కదలికలు అసమానంగా మార్పు

2 లో

జూన్ 4న ఎంతో ఉత్సాహంగా కేరళ తీరాన్ని తాకి, ప్రారంభంలో ఉధృతంగా కదిలిన నైరుతి రుతుపవనాలు.. ఆ తర్వాత దేశవ్యాప్తంగా తన వేగాన్ని తగ్గించుకున్నాయి. దక్షిణ, ఈశాన్య భారత ప్రాంతాల్లో వేగంగా విస్తరించినప్పటికీ, ఆ తర్వాత ఏర్పడిన వాతావరణ పరిస్థితుల వల్ల వీటి పురోగతి మందగించింది. ప్రస్తుతం దేశంలోని మధ్య, పశ్చిమ, వాయువ్య ప్రాంతాలు వర్షాల కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నాయి.

## ఇబ్రహీంపట్నం లో రెండున్నరేళ్లలోనే రూ.3వేల కోట్లతో అభివృద్ధి.

### ప్రగతి నిరోధకుల ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న ఎమ్మెల్యే...

ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 11

రెండున్నరేళ్లలో దాదాపు 3వేల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తెచ్చామని.... రానున్న రోజుల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. గత 15ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఆగం చేశారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తుర్కయంజాల్ జోన్ కు చెందిన 153మందికి, పెద్ద అంబర్ పేట్ లో 140మందికి, అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి చెందిన 107 మందికి ఈ చెక్కులు మంజూరయ్యాయి. మొత్తం 400మంది

-మిగతా 2 లో



## మైలార్ దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి




శివరాంపల్లి /హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 11

ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ స్వర్ణకుమారి సూచించారు. ఆమె గురువారం రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి సేవలు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణ టీకా కుటుంబ నియంత్ర కార్యక్రమాలు అంటువ్యాధుల నియంత్ర చర్యలు ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాల్లో ఔషధాలు నిలువలు మరియు రికార్డుల నిర్వహణలో సమీక్షించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె వైద్య సిబ్బందిని ఆదేశించారు.మాతా శిశు ఆరోగ్యం సూచికల మెరుగుదల 100% టీకా కారణ అధిక ప్రమాద గర్భిణీల

-మిగతా 2 లో

## దద్దరిల్లిన పశ్చిమాసియా..

- ఇరాన్‌పై విరుచుకుపడ్డ అమెరికా
- గల్ఫ్‌లోని అమెరికా బేస్‌లపై ఇరాన్ ప్రతికార దాడులు
- ఈ అర్ధరాత్రి భారీ దాడి అని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- వెనెజువెలాలో మాదిరిగానే ఇరాన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుంటామని ప్రకటన



వాషింగ్టన్, సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 11

క్షిపణి దాడులు, బాంబు పేలుళ్లతో పశ్చిమాసియా మళ్లీ దద్దరిల్లింది. ఇరాన్‌పై మరోసారి అమెరికా భీకర దాడులకు దిగింది. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆత్మరక్షణ కోసమే ఈ దా డులు చేశామని తెలిపింది.

-మిగతా 2 లో

## పీవోకే మళ్లీ రక్తసిక్తం..



- నిరసనకారులపై సైన్యం కాల్పులు
- 16 మంది మృతి, 37 మందికి గాయాలు.. ఈ
- పిండి, బియ్యం, కరెంట్ ధరల తగ్గింపుకై రోడ్డెక్కిన 70 వేల మంది పౌరులు
- వారం రోజుల్లో 53 మంది బలి..
- పీవోకేలో ఆగని పాక్ ఆర్మీ అణచివేత చర్యలు
- పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెల్లువెత్తిన ఆగ్రహం.. స్వచ్ఛందంగా బంద్ ముఖం

రావలకోట్, సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 11

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని రావలకోట్‌లో నిరసనకారులపై భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో 16 మంది మృతి చెందారు. తమకు మరిన్ని పౌర హక్కులు కల్పించాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఈద్గా మైదానంలో జరిగిన నిరసన ప్రదర్శనపై భద్రతా దళాలు కాల్పులు జరిపాయి.

-మిగతా 2 లో

# దద్దరిల్లిన పశ్చిమాసియా..

మొదటి తరువాయి

ఇరాన్ నిఘా వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, వాయు రక్షణ వ్యవస్థ స్థావరాలు లక్ష్యంగా అమెరికా గురువారం దాడులు కొనసాగించింది. అమెరికా దాడులకు దీటుగా స్పందించిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కువైట్, బహ్రెయిన్‌లోని వాయు స్థావరాలు, అమెరికా నావికా దళం ఐదవ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం సహా 18 అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేసింది. అలాగే జోర్డాన్‌లోని అమెరికా వాయు స్థావరం అల్-అజ్రక్‌పై కూడా క్షిపణి దాడి చేసినట్టు ప్రకటించింది. హొర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్టు ప్రకటించింది.

ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంటాం..: ట్రంప్

ఇరాన్‌పై ఈ రాత్రి భారీ దాడిచేయనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఆ దేశంలోని ఖర్గ్ ద్వీపంతో పాటు చమురు, గ్యాస్ పరిశ్రమలపై పూర్తి నియంత్రణ సాధిస్తామన్నారు. ఇరాన్ మిలిటరీ సామర్థ్యాలను ఇప్పటికే తీవ్రంగా బలహీన పరిచామని ఆయన చెప్పారు. 'అమెరికా ఈ రోజు రాత్రి ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన దాడి చేయబోతున్నది. ఇరాన్ నావిక, వాయు, రాడార్, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్, ఇతర రక్షణ వ్యవస్థలు ఇప్పటికే తుడిచిపెట్టుకు పోయాయి.' అని ఆయన పేర్కొన్నారు.

# పీవోకే మళ్లీ రక్తసిక్తం..

మొదటి తరువాయి

గోధుమ పిండి, బియ్యం, విద్యుత్తు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వేల సంఖ్యలో వచ్చిన ప్రజలు శాంతియుతంగా ఆందోళన చేస్తుండగా ఒక్కసారి కలకలం రేగింది.సుమారు 60 వేల నుంచి 70 వేల మంది వరకు తరలివచ్చిన ఆందోళనకారులపై పాక్ సైన్యం, రేంజర్లు ఒక్కసారిగా కాల్పులకు దిగారని స్థానికులు తెలిపారు. ఈ కాల్పుల్లో 16 మంది మృత్యువాత పడగా, 37 మంది వరకు గాయపడ్డారని పేర్కొన్నారు. గత శుక్రవారం నుంచి పీవోకేలో జరుగుతున్న అల్లర్లు, వాటిని అణచివేసే పేరిట జరిగిన సైనిక చర్యలో 53 మంది సాధారణ పౌరులు మరణించారని అధికారులు తెలిపారు. రావలకోట్‌లో జరిగిన తాజా కాల్పులతో గురువారం పీవోకే అంతటా ఆందోళన నెలకొంది. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

# గృహిణులు దేశ నిర్మాతలు..

మొదటి తరువాయి

గృహిణులను దేశ నిర్మాతలుగా అభివర్ణించింది. వారు ఇంటి పని చేస్తూ, పిల్లల్ని, కుటుంబ సభ్యుల్ని చూసుకుంటారని, వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, అంతిమంగా దేశాభివృద్ధికి దోహదపడతారని కోర్టు అభిప్రాయపడింది. వారు ఇంట్లో చేసే పనులతో ఆదాయం సంపాదించకపోయినంతమాత్రాన వారి పనితనానినికి వెల కట్టలేమని కాదని, సగటున కనీసం రూ.30,000 చెల్లించాలని ఆదేశించింది. సాధారణంగా గృహిణులు చేసే పనులకు పరిహారం తక్కువగా వస్తుంటుంది. ఎందుకంటే ఈ పనిని ఇటు కూలీ పనిలాగా కాకుండా, అటు స్కిల్డ్, నాన్ స్కిల్డ్ పనిలాగా కాకుండా చూస్తారు. అందుకే పరిహారం విషయంలో గృహిణులకు తగిన న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలకు అనుగుణంగా ఇకపై గృహిణులు మరణిస్తే వారి కుటుంబాలకు ప్రతి నెలా కనీస పరిహారం అందే అవకాశం ఉంది. 2001లో పంజాబ్‌లో ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె తరఫున పరిహారం కోరుతూ భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అనంతరం ఈ అంశం వివిధ కోర్టుల్లో విచారణ జరుగుతూ.. చివరికి సుప్రీంకోర్టు వరకు చేరింది. తాజాగా కోర్టు వారికి అనుకూలంగా, పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

## ముఖ్యమంత్రి పర్యటనకు
# పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి తరువాయి

ఆదేశించారు. కనగల్‌కు ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లపై జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్అండ్ బి అధికారులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి మంత్రి సమావేశం నిర్వహిం చారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్, బహిరంగ సభ ప్రదేశం, సభ ఏర్పాట్లపై చర్చించారు. హ్యాం రోడ్లతోపాటు, మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రిచే ఇక్కడ నుండే శంకుస్థాపనలు నిర్వహించే విషయమై సమావేశంలో మంత్రి అధికారులతో మాట్లాడారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నందున అవకాశం ఉంటే దేవాలయ ఆధునీకరణ పనులకు కూడా ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. శిలాఫలకం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్, అధికారులతో కలిసి కనగల్ వెళ్లి సీఎం బహిరంగ సభ, హ్యాం రోడ్ల శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించినట్టు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీధర్ రెడ్డి, డిఈ గణేష్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# నైరుతి మందగమనం..

**న్యూఢిల్లీ,**



ఈనెల 4న నైరుతి రుతు పవనాలు కేరళ తీరాన్ని తాకిన తర్వాత.. వాటి ఉధృతి దేశవ్యాప్తంగా మారింది. రుతు పవనాల రాక ఈసారి చాలా బలంగా ఉన్నప్పటికీ.. దేశవ్యాప్తంగా వాటి పురోగతి అనుకున్నంతగా లేదు. దక్షిణ, ఈశాన్య భారతదేశంలోని చాలా ప్రాంతాలపై వేగంగా దూసుకెళ్లిన రుతు పవనాలు.. అటు తర్వాత క్రమంగా నెమ్మదించాయి. ప్రారంభ వేగం తర్వాత దేశవ్యాప్తంగా రుతు పవనాల కదలికలు మందగించాయి. దేశంలోని మధ్య, పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు ఇప్పటికీ 'నైరుతి' వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి.అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడన వ్యవస్థలు, వాయుగుండాలు, తుఫానులు చాలాకాలంగా ఏర్పడకపోవటం ప్రధాన కారణమని ప్రైవేట్ ఏజెన్సీ 'స్కైమెట్' తెలిపింది. దీని ఫలితంగా ప్రస్తుతం నైరుతి రుతు పవనాల పురోగతి నెమ్మదిగా, అసమానంగా ఉందని 'స్కైమెట్' అంచనా వేసింది. అరేబియా, బంగాళాఖాతంలో వాతావరణ వ్యవస్థలు నైరుతి రుతు పవనాల పురోగతికి ముఖ్యమైన చోదకాలుగా పనిచేస్తాయి. భారత భూభాగమంతటా రుతుపవనాల కదలికలను వేగవంతం చేయగలవు.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

**-ప్రధానమంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.. రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చలు**
**-7 కారిడార్లలో రూ. 38,595 కోట్లతో మెట్రో విస్తరణ ప్రతిపాదనలు**
**-ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణానికి ఒకేసారి అనుమతులు**
**-హైదరాబాద్-అమరావతి-బందరు పోర్టు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేకు విజ్ఞప్తి**
**-గోదావరి జలాల వినియోగంపై మహారాష్ట్రతో చర్చలకు కేంద్రం సహకరించాలి**
**-వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభంపై ప్రధానితో సీఎం ముఖ్య చర్చ**
**-ఐఐఎం ఏర్పాటుకు 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్రం సిద్ధం**



న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ఎ÷-లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ల్గ÷దరాబాద్?అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

మొదటి తరువాయి

శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం లో రెండున్నరేళ్లలోనే
# రూ.3వేల కోట్లతో అభివృద్ధి.

మొదటి తరువాయి

లబ్ధిదారులకు 4కోట్ల 46వేల 400 రూపాయల విలువ చేసే చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి పంపిణీ చేశారు. మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణలో పేదలకు పంచాల్సిన సంపదను ఒకే కుటుంబం దోచుకోవటంతోనే నేడు ఆర్థిక కష్టాలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. కష్టాలు ఉన్నప్పటికీ అభివృద్ధి-సంక్షేమం విషయంలో సమతూకం పాటిస్తూ.... రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిస్తోందని చెప్పారు. గతంలో మంత్రులకు సైతం సీఎం అందుబాటులో




ఉండేవారు కాదన్న మల్ రెడ్డి.... ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసమస్యలపై ఒక్క ఫోన్ కాలం దూరంలో ఉంటారని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటున్న పార్టీకే ఫ్యూచర్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన ఆయన... తాము చేసే అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, అధికారులు

# భారతీయులున్న నౌకలపై దాడులు..

మొదటి తరువాయి

గురువారం దాడికి గురైనది గినియా బిసావు దేశానికి చెందినదని వెల్లడించారు. దాడులకు గురైన వాటిల్లో ఇండియాకు చెందినవి లేవన్నారు. ఈ విషయంపై యూఎస్ డిచార్జర్‌ను పిలిపించి సమన్లు జారీ చేశామని.. వెంటనే దాడులను ఆపాలని చెప్పామని అన్నారు.

ముగ్గురు మృతి..

జూన్ 11న ఒమన్‌లో గినియా బిసావు దేశానికి చెందిన ట్యాంకర్ మీద అమెరికా బలగాలు దాడులు చేయగా.. ముగ్గురు భారత నావికులు మృతి చెందారు. ఈ నౌకలో 24 మంది భారతీయులు ఉండగా.. అధికారులు 21 మందిని రక్షించగా.. ముగ్గురు మాత్రం ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ నుంచి చమురు తీసుకువస్తుండగా ఈ ట్యాంకర్ మీద యూఎస్ దాడులు జరిపింది. ఈ ట్యాంకర్ మీద ఆంక్షలు ఉన్నాయని.. రష్యా, ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో తమ సూచనలు పాటించకుడా వెళ్లడంతో దాడులు చేసినట్టు యూఎస్ మిలిటరీ వెల్లడించింది.

ఇండియా తీవ్ర ఆగ్రహం..

గురువారం జరిగిన దాడిపై ఇండియా తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలోని అమెరికా డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌ను విదేశాంగ శాఖ పిలిపించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దాడికి గల కారణాలపై వివరణ కోరింది. భారత నావికులపై జరుగుతున్న దాడులను ఉపేక్షించబోమని తెలిపింది.

నావికులను చంపినందుకు థ్యాంక్స్ చెప్పారా?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని మోదీ థాంక్స్ చెప్పడంపై విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'ట్రంప్‌నకు ప్రధాని థ్యాంక్స్ చెప్పడం వెనక ఉద్దేశం ఏంటి? భారత నావికులను యూఎస్ బలగాలు దాడులు చేసి చంపుతున్నందుకా? భారత పరిస్థితి దయనీయంగా మారినందుకా? మన దేశ పరిస్థితి అత్యంత అవమానకరంగా మారిపోయింది. దేశానికి బలమైన నాయకత్వం అవసరం. దేశ సార్వభౌమత్వాన్ని ఇతర దేశాలు ప్రభావితం చేస్తున్నాయి. ఇది దేశానికి మంచిది కాదు' అని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. మోదీ పాలన 12 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రంప్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. అందుకు మోదీ థ్యాంక్స్ చెప్పారు

## మైలార్ దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి

మొదటి తరువాయి




గుర్తింపు మరియు పర్యవేక్షణ నియంత్రణ రక్తపోటు మరియు 15 వంటి దీర్ఘకాలిక వ్యాధులు స్క్రీనింగ్ కార్యక్రమాలు అమలులో మరింత చురుగ్గా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి సిబ్బంది సమస్యల కృషి చేయాలని డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి సూచించారు.

# తెలంగాణ గ్రీన్ ఎన్‌జీవోస్ వేదిక ఏర్పాటుకు రాష్ట్ర స్థాయి సమావేశం

**-ముఖ్య అతిథిగా వై.వి.గణేష్ వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్**





**వరంగల్, జూన్11, సామాజిక తెలంగాణ:-** హనుమకొండ నగరంలోని నక్కలగుట్టలో గల కాకతీయ హరిత హోటల్‌లో నేడు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న గ్రీన్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాష్ట్ర స్థాయి సమాఖ్యను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్రాంత జిల్లా అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం అధ్యక్షత వహించగా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వై.వి. గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని కోరారు. వర్షపు నీటి సంరక్షణ గుంతలను పరిరక్షించడం ద్వారా భూగర్భ జలాలను కాపాడవచ్చని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు పంటల మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా పంటల మార్పిడిని ప్రోత్సహిస్తోందని, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని తెలిపారు. అలాగే సౌరశక్తి వినియోగాన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వర్షాకాలాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని గ్రీన్ స్వచ్ఛంద సంస్థలు విస్తృత స్థాయిలో మొక్కల పెంపక కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 10 నుండి 12 అడుగుల ఎత్తు కలిగిన మొక్కలను రక్షిత ప్రాంతాలు, ప్రభుత్వ భూములు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో నాటాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడం, రక్తదానం, అవయవ దానంపై చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అవయవదానం ద్వారా వైద్య విద్యార్థుల విద్యా, పరిశోధన అవసరాలకు మరియు అత్యవసర వైద్య చికిత్స అవసరమయ్యే ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రీన్ సంస్థలు, పర్యావరణ కార్యకర్తలు, ప్రకృతి ప్రేమికులు ఒకే వేదికపైకి వచ్చి తెలంగాణ గ్రీన్ ఎన్‌జీవోస్ వేదిక పేరుతో రాష్ట్ర స్థాయి సమాఖ్యను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి అంశాలపై సమన్వయంతో పనిచేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో శ్రావణ్ కుమార్, అనితా రెడ్డి, రాధ, మండల పరశురాములు, నరేందర్ రెడ్డి, యోగేశ్వర్, రఫీయొద్దీన్, ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్ స్వామి, సురేందర్, నరేష్, ప్రకాష్, సమ్మయ్య, రాజశేఖర్, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, మెప్మా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి రేణుక, విశ్రాంత జిల్లా అటవీ అధికారి జి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

# విత్తన విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ విత్తన విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల నిల్వలు, లైసెన్సులు, కొనుగోలు--అమ్మకాల రికార్డులు, రసీదులు, గోదాముల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. విత్తన విక్రేతలు నిబంధనల మేరకు రికార్డులు నిర్వహించాలని సూచించారు. తనిఖీలలో భాగంగా వివిధ కంపెనీల విత్తనాల నిల్వలు, ప్యాకింగ్ వివరాలు, గడువు తేదీలు, విక్రయ విధానాలను పరిశీలించారు. నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాల విక్రయం, అధిక ధరలకు అమ్మకాలు లేదా ఇతర అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడడం, నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు.

# ఎన్సీపీ, ఎన్డీఏ కూటమిని అవమానిస్తే సహించేది లేదు

**- డా. మద్దిశెట్టి సామేలు హెచ్చరిక**



**సామాజిక తెలంగాణ జూన్ 11 సరోజినాపురం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజినపురం
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమిని అవమానపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేసినా, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే వారిపై పార్టీ క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 15 మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

# రోడ్లపై మురుగు ప్రవాహం శాశ్వత పరిష్కారం ఎప్పుడు

**-మురుగు నీటితో విలవిల్లాడుతున్న గ్రామం.అంటువ్యాధుల ముప్పు పొంచి ఉన్నా స్పందించని అధికారులు.**



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతి నిధి**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ఎలకుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని శేరిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి మురుగు నీటితో నిండిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ మురుగు నీరు రోడ్లపైకి వచ్చి చేరడంతో గ్రామం మొత్తం దుర్గంధభరితంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రధాన దారిపై మురుగు నీరు పారుతుండటంతో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న మురుగు కాలువ చిన్నదిగా ఉండటంతో నీరు సక్రమంగా వెళ్లక రహదారిపైనే నిల్వ ఉండి పారుతోందని స్థానికులు చెబుతున్నారు. సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 'మురుగు నీటితో నరకయాతన అనుభవిస్తున్నాం. దుర్గంధంతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువను విస్తరించి, రోడ్లపై పారుతున్న మురుగు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్వాతంత్ర సమరయోధుల చరిత్రను మర్చిపోవద్దు

**-మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్**
**-రాంప్రసాద్ బిస్మిల్ జయంతి**



**మందమర్రి జూన్ 11:(సామాజిక తెలంగాణ)**
మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్,రాణి పివ్ హాల్ దంపతులు గురువారం తన నివాసంలో రాంప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని

మహనీయుల జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాంప్రసాద్ బిస్మిల్ 1887 జూన్ 11న బ్రిటిష్ ఇండియాలో వాయావ్య సరిహద్దు ప్రావిన్స్ లోని షాజహాన్ పూర్ లో జన్మించాడు. హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ ఒకరని అన్నారు.భగత్ సింగ్ అతనిని ఉర్దూ హిందీ భాషల్లో గొప్ప కవిగా ప్రసంసించేవారని. మణిపూర్ కుట్రలో 1925 కకోరి కుట్ర వంటి వాటిలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడా అన్నారు.స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థి ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా అతను ఆర్య సమాధి సంస్థతో అనుబంధం కలిగి ఉండేవాడు.1927 డిసెంబర్ 19న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి రాంప్రసాద్ బిస్మిల్ స్వతంత్ర సమరయోధుడు అయ్యాడనీ తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ విప్లవకారుడు.ఆయన బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితులకు న్యాయం చేస్తాం

**-మంత్రి వివేక్, కలెక్టర్ దీపక్ హామీ.. నిరుపేదలకు అండగా ఉంటాం.**






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 11, (సామాజిక తెలంగాణ):**
గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హామీ ఇచ్చారు. గురువారం జైపూర్ మండలం రసూల్‌పల్లి గ్రామ బాధితులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రిని, కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే విస్తరణలో భాగంగా రసూల్‌పల్లిలో నివాసం ఉంటున్న పలువురు నిరుపేదలు తమ ఇళ్లు, స్థలాలు కోల్పోయి రోడ్డున పడ్డామని వాపోయారు. ఉండటానికి గూడు లేక ముదిగుంట గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ సమీపంలో స్థలం తీసుకుని గుడిసెలు వేసుకుని ఇళ్లు కట్టుకుంటుండగా, ముదిగుంట సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనుమతులు లేవంటూ నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కోల్పోయి అనాథలమయ్యామని, ఉన్న కాస్త స్థలంలో ఇల్లు కట్టుకుందామంటే అధికారులు నోటీసులతో భయపెడుతున్నారని మొరపెట్టుకున్నారు. బాధితుల సమస్యను బత్తుల శ్రీనివాస్ యాదవ్ మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, నిరుపేదల సంక్షేమే ధ్యేయంగా అచంచలమైన నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం నిరంతర అండగా ఉంటుందని, బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు.

# మండల కేంద్రానికి మరుగుదొడ్లు కరవు




**శాలిగౌరారం, జూన్ 11 (సామాజిక తెలంగాణ):-**
స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ నినాదాలు మార్మోగుతున్న వేళ శాలిగౌరారం మండల కేంద్రంలో మాత్రం పబ్లిక్ టాయిలెట్ లేకపోవడం వింత గా ఉందని ప్రజలు అంటున్నారు.ప్రతిరోజు తమ పనుల నిమిత్తం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ ఆఫీస్, బ్యాంకుల చుట్టూ రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. శాలిగౌరా రం మార్కెట్లో ప్రతి సోమవారం జరిగే వారాంతపు "సంతకు" జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది రైతులు, వ్యాపారులు తరలివస్తారు. కానీ మరుగుదొడ్డి సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురుచూసే మహిళలు, సంతకు వచ్చే ఆడపడుచులు ఆరుబయటకు వెళ్లలేక గంటల తరబడి బాధపడుతున్నారు. కొందరు పక్కనే ఉన్న పొదల మాటున, మరికొందరు ఆఫీసుల గోడల చాటుకు వెళ్లాల్సిన దుస్థితి. ఇది మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమే కాకుండా అనారోగ్య సమస్యలకు దారితీస్తోంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా అధికారు మండల కేంద్రంలోనే ఈ దుస్థితి ఉండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం "ఇంటింటికీ మరుగుదొడ్డి అంటున్నారు. కానీ..సంత రోజున ఆడవాళ్ల పరిస్థితి చెప్పలేం" అని మహిళలు వాపోతున్నారు. కావున సంబంధిత అధికారు లు చొరవ చూపి మండల కేంద్రంలో ఆధునిక పబ్లిక్ టాయిలెట్స్, మహిళలకు ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు ప్రజలు కోరు తున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు కూడా అనుసంధానించి నిరంతర నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గోపాల్‌పేట సమీపంలో అదృశ్యమైన వ్యక్తి శవమై లభ్యం



**గోపాల్‌పేట సామాజిక తెలంగాణ జూన్ (11):**
గత కొన్ని రోజులుగా అదృశ్యమై, పోలీస్ స్టేషన్‌లో 'మ్యాన్ మిస్సింగ్' కేస్ నమోదైన ఓ వృద్ధుడు చివరకు శవమై తేలాడు. ఈ విషాద ఘటన గోపాల్‌పేట మండల పరిధిలో కలకలం రేపింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఏదుట్ల గ్రామానికి చెందిన దొబ్బల శాంతయ్య (58) అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం కూలి పని నిమిత్తం శ్రీకాకుళం వెళ్లాడు. మే 19న మధ్యాహ్నం సమయంలో తిరిగి గ్రామానికి చేరుకున్నప్పటికీ, ఇంటికి మాత్రం రాలేదు. కుటుంబ సభ్యులు అతని కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుమారుడు శ్రీనివాసులు ఈ నెల 4వ తేదీన గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు 'మ్యాన్ మిస్సింగ్' కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**బుద్ధారం గండి సమీపంలో లభ్యమైన మృతదేహం**
మండల పరిధిలోని బుద్ధారం గండి సమీపంలో ఒక పురుషుడి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అది అదృశ్యమైన శాంతయ్య మృతదేహంగా గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని,అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహించారు. శాంతయ్య మరణానికి గల కారణాలపై గోపాల్‌పేట పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

# తంగిడి గ్రామం లో విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ 11 జూన్ (సామాజిక తెలంగాణ)**
తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి, తంగడి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో గురువారం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా మండలం అధ్యక్షుడు రాజప్ప గౌడ తంగేడి సర్పంచ్ లింగప్పడ ఉప సర్పంచ్ కీరప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు విరూపాక్ష గార్లు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించగా సుమారు 40 మంది వరకు ఉచిత కంటి పరీక్షలు చేపట్టగా దాదాపు15 మంది వరకు శస్త్ర చికిత్స కోసం రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి తరలించామని అన్నారు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేపట్టామని చెప్పారు సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హనుమంతరాయ వాదిరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్ఫరాజ్ సురేష్ డీలర్ చాంద్ ఆనంద్ గ్రామ సెక్రెటరీ వీరేశం వార్డు సభ్యులు వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**-మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో మెదక్ ఎస్పీ ఆదేశాలు**
**-సి సి టీ న్ స్ డేటా నవీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు**
**-సైబర్ మోసాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి**
**-డయల్-100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి**



**సామజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మెదక్ జిల్లాలో నమోదవుతున్న వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, మిస్సింగ్ కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంతో చేపట్టి, అదృశ్యమైన వారి ఆచూకీ త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన గడువుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని పేర్కొన్నారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (CCTNS) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని,




మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సకాలంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రానున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసి ఎక్కువ సంఖ్యలో కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎన్‌సీఆర్‌పీ (NCRP) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫేక్ నెంబర్ ప్లేట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందేలా ప్రతి కాల్‌ను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని ఎస్పీ సూచించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, సైదా, మహేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ బ్యూరో జూన్ 11 సామాజిక తెలంగాణ**
పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం .నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావులేదు జిల్లా ఎస్పీ
జిల్లాలో నమోదవుతున్న వివిధ నేరాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశానికి డీఎస్పీలు, సీఐలు,ఎస్ఐలు మరియు వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, జరిగిన ప్రతి దొంగతనం కేసులో ప్రాపర్టీ డిటెక్షన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .దొంగతనాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రబల ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి పహారా విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లలో అధిక సంఖ్యలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాలు మరియు వ్యాపార వర్గాల సహకారం తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరస్తులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రతి కేసులో "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" పాటించాలని, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలు, సీసీటీవీ ఫుటేజీలు, డిజిటల్ డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.






కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం, ఆలస్యం లేకుండా చట్టపరమైన నిబంధనల ప్రకారం సమయానికి చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.కోర్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి కేసుకు సంబంధించి సీసీ నంబర్లు తీసుకోవాలని సూచించారు.క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (CCTNS) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని హెచ్చరించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని పేర్కొన్నారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా ఎన్‌సీఆర్‌పీ (NCRP) పోర్టల్ ద్వారా సమాచారాన్ని అందించాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీ షీటర్ల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, గంజాయి మరియు మాదక ద్రవ్యాల నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ కు రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**-ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ బ్యూరో, జూన్ 11 (సామాజిక తెలంగాణ )**
రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, సరఫరా పరిస్థితులు మరియు రైతుల అవసరాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



# వైద్య చరిత్రలో మైలురాయి మన ఐకాన్ 100 బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలతో ముందడుగు

**-పేదల ప్రాణాలు కాపాడటం మా లక్ష్యం**
**-నల్గొండ వైద్య రంగంలో మరో చారిత్రాత్మక అడుగు - ఐకాన్ హాస్పిటల్లో 100 మెదడు కణితుల శస్త్రచికిత్సలు విజయవంతం**




నల్లగొండ బ్యూరో, జూన్ 11 (సామాజిక తెలంగాణ)
ఒకప్పుడు మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) అని నిర్ధారణ అయిన వెంటనే నల్గొండ జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కుటుంబ సభ్యులను వదిలి, నెలల తరబడి అక్కడ ఉండాల్సి రావడం, లక్షల రూపాయల వైద్య ఖర్చులు భరించడం అనేక కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక,మానసిక భారంగా మారేది.ఆ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో నల్గొండలోనే అత్యాధునిక న్యూరో సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఐకాన్ హాస్పిటల్ నేడు మరో అరుదైన మైలురాయిని చేరుకుందని ఐకాన్ వైద్య బృందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇప్పటివరకు 100 బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, రోగులందరినీ చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయడం నల్గొండ వైద్య చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది.ఈ వంద కేసులో సాధారణ శస్త్రచికిత్సలతో పాటు అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు కణితి కేసులు కూడా ఉన్నాయి. హైదరాబాద్లో ఇలాంటి చికిత్సలకు దాదాపు 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే సందర్భాలు ఉన్నప్పటికీ, ఐకాన్ హాస్పిటల్లో అదే స్థాయి వైద్య సేవలను చాలా తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. మా లక్ష్యం కేవలం శస్త్రచికిత్సలు చేయడం కాదు – గ్రామీణ మరియు పట్టణ ప్రజల మధ్య ఉన్న వైద్య అసమానతను తగ్గించడం. ప్రపంచ స్థాయి సాంకేతికత, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక పరికరాలు మరియు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ రాజేష్ మరియు డాక్టర్ శశాంక కోడ, డాక్టర్ సాయి మౌనికి చెరుకూరి, డాక్టర్ సాయి లావణ్య కడిమి నేతృత్వంలోని న్యూరో సర్జరీ, క్రిటికల్ కేర్ బృందంతో పెద్ద నగరాల్లో లభించే చికిత్సను నల్గొండ ప్రజలకు వారి సొంత జిల్లాలోనే అందించాలనే ప్రయత్నమే ఈ విజయానికి కారణం.శ్రీప్రతి విజయవంతమైన శస్త్రచికిత్స వెనుక ఒక కుటుంబం తిరిగి ఆశను పొందింది. ఒక తల్లి తన పిల్లల వద్దకు చేరుకుంది, ఒక తండ్రి తన బాధ్యతలను తిరిగి స్వీకరించాడు. ఒక యువకుడు తన భవిష్యత్తును మళ్లీ నిర్మించుకునే అవకాశం పొందాడు. ఈ 100 కేసులు కేవలం సంఖ్య కాదు 100 కుటుంబాలకు తిరిగి లభించిన ఆశ, ఆనందానికి ప్రతీక.ఈ ప్రయాణంలో మాపై నమ్మకం ఉంచిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, నల్గొండ ప్రజలు, వైద్యులు మరియు మా మొత్తం సిబ్బందికి ఐకాన్ హాస్పిటల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. భవిష్యత్తులో కూడా మరింత అధునాతన న్యూరో సర్జరీ సేవలు, అత్యవసర మెదడు మరియు వెన్నుపూస చికిత్సలు, అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో నల్గొండ ప్రజలకు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము. "పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వైద్యం ఇప్పుడు నల్గొండ ప్రజలకు వారి ఇంటి వద్దే అందుబాటులో ఉంది- ఇదే ఐకాన్ హాస్పిటల్ సంకల్పం"అని వారు అన్నారు.

# దుబ్బాకలో 594 మందికి రూ.5.94 కోట్ల కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





సిద్దిపేట, జూన్ 11 (సామజిక తెలంగాణ)
దుబ్బాక నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన 594 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 94 లక్షల 68 వేల 904 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం పంపిణీ చేశారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో దాదాపు 10 వేల ఇళ్లకు మంజూరు ఇవ్వగా, వాటిలో 80 శాతం గ్రౌండింగ్ పూర్తైందని, 5 వేల ఇళ్లకు స్లాబ్ దశ పూర్తై నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది కూడా కొత్త ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఉచిత విద్యుత్ పథకం కింద 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, ఇందుకోసం ఇప్పటివరకు రూ.158 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించిందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం జిల్లాలోనే రూ.300 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. జిల్లాలో 45 వేలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చామని, ప్రతి రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించామని చెప్పారు. కొత్త పింఛన్ల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని, త్వరలో వాటిని కూడా అందజేస్తామని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నామని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 56 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వరి ధాన్యం ఉత్పత్తి 30 శాతం పెరగడంతో కొనుగోళ్లలో కొంత జాప్యం జరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. యూరియా, డీఏపీ కొరత లేదని, ఆధునిక యాప్‌ల ద్వారా ఎరువుల కొనుగోలు సులభమైందన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశంలోనే ఆదర్శ కార్యక్రమాలని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఈసారి అధికంగా వరి పండిందన్నారు. మల్లన్నసాగర్ మెయిన్ కాలువ పనులు పూర్తయ్యాయని, సబ్ కాలువల భూసేకరణ బకాయిల విడుదలతో పాటు నియోజకవర్గంలో గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కోసం 27 ఎకరాల భూమి కేటాయించామని, వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఏం ఎల్ ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, గ్రంధాలయ చైర్మన్ చంద్రం, మున్సిపల్ చైర్మన్ శ్రీ రామ్ సంగీత రవీందర్, ఆర్డీఓ సదానందం, ఆయా మండలాల మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ఆర్మూర్,జూన్ 11 (సామాజిక తెలంగాణ):
ఆర్మూర్ మండలం లోని పిప్రి గ్రామానికి చెందిన రాజమల్లు ఇంటిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం వల్ల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది.ఈ విషయం తెలుసుకున్న అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ గురువారం పిప్రి గ్రామానికి వెళ్లి రాజమల్లు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అయ్యప్ప ఫౌండేషన్ తరపున రాజమల్లు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిప్రి సర్పంచ్ బందెల కిరణ్,ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ కేసి. ముతెన్న,అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,చేపూర్ గణేష్, అయ్యప్ప పౌండేషన్ సభ్యులు అలిశెట్టి నరేష్, లింగారెడ్డి,వజ్ర ఒడ్డెన్న,షేర్ ఒడ్డెన్న,సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీ సరితకు ఘన వీడ్కోలు సన్మానం



షాద్ నగర్ సామాజిక తెలంగాణ జూన్ 11 :
స్థానిక షాద్నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలంలో గంట్లవెల్లి గ్రామ పంచాయతీ మాజీ సెక్రటరీ సరిత బదిలీ సందర్భంగా గ్రామంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సరిత ఎంతో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చక్కటి శివకుమార్ యాదవ్, ఉప సర్పంచ్ మిద్దె మౌనిక, గంట్లవెల్లి మాజీ సర్పంచ్ కర్నూలు యాదమ్మ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎయిర్ ఫోర్స్‌లో ఎయిర్‌మెన్‌గా ఎంపికైన పోలీస్ దిలీప్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు




మెదక్, జూన్ 11( సామాజిక తెలంగాణ):-
అక్కన్నపేట్ గ్రామానికి చెందిన పోలీస్ దిలీప్ అగ్నివీర్ పథకం ద్వారా భారత వైమానిక దళం (ఎయిర్ ఫోర్స్)లో ఎయిర్‌మెన్‌గా ఎంపికైన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎయిర్‌మెన్ ఎంపికలో 7వ ర్యాంకు సాధించిన దిలీప్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో భారత వైమానిక దళంలో డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసి మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. యువతలో చాలామంది వ్యసనాలకు అలవాటుపడి తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని, అలాంటి వారికి దిలీప్ ఆదర్శంగా నిలుస్తాడని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని దిలీప్ నిరూపించాడన్నారు. దిలీప్ సాధించిన విజయం అక్కన్నపేట్ గ్రామంతో పాటు మెదక్ జిల్లాకు గర్వకారణమని, మరెందరో యువతకు స్ఫూర్తినిచ్చేలా ఉందని ఎస్పీ తెలిపారు. దిలీప్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామ్రేడ్ షాపురం అనిత కు విప్లవ జోహార్లు

**- సంయుక్త పత్రిక ప్రకటనలో తెలియజేసిన ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) షేక్ షావలి**
**-21 సంవత్సరాల షాపురం శివ కుమారిడి మరణం ఆమెను క్రుంగదీసింది**



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.
నిజమాబాద్ జిల్లా, బోదన్ కు చెందిన పిఓడబ్ల్యూ (విముక్తి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకురాలిగా కొనసాగిన షాపురం అనిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆమే మరణం విప్లవ ప్రతిఘటన ఉద్యమ్యాలకు తీరనిలోటు అని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి, పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత గురువారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 2026, జూన్-10 , బుధవారం రోజు రాత్రి సుమారు 11 గంటల 30 నిమిషాల మధ్య ఆమే గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ, గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారాని, ఆమే మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ అనిత సాయుధ విప్లవ కారిణిగా, ప్రజా సంఘ నాయకురాలిగా అనేక ప్రజా ఉద్యమాల్లో, వర్గ పోరాటాల్లో చురుకుగా కొనసాగిందని అన్నారు. బీడి కార్మిక సమస్యలపైననే గాక, మహిళలను సమీకరించి, భూమి, ఇళ్ళ స్థలాల కొరకు పోరాడిందని గుర్తుచేశారు. గత మూడు సంవత్సరాల కిందట 21 సంవత్సరాలు ఉన్న కుమారిడి మరణం ఆమేను తీవ్ర మనోవేధనకు గురిచేసిందని గుర్తుచేశారు. బీపి., షుగర్ లాంటి అనారోగ్యంతో పాటు పలు శారీరక భాదలు ఆమేను కృంగదీసీ, గుండెపోటుకు దారితీసి మరణించడానికి కారణమైందని అన్నారు. ఈ సందర్భంగా అనితక్కకు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని షేక్ షావలి, పెర్క సునీత ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా సినీ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, హిందూపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఒ చైర్మన్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు బాలాజీనగర్ తెలుగుదేశం పార్టీ 250వ డివిజన్, నందమూరి సుహాసిని యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్, మజ్జిగ పంపిణీ, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి బాలయ్య జన్మదినోత్సవాన్ని అభిమానులు, పార్టీ నాయకులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, నందమూరి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా సీనియర్ నాయకులు వేముల వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సురప నాయుడు, ఆలపాటి సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, శ్రీరాములు యాదవ్, వెంకటరత్నం, మహిళా నాయకురాలు లలిత గారు, అలాగే ఆలం శివ, గంట శ్రీనివాస్ చౌదరి, కిరణ్ పునాటి, గోపి, శ్రీను, వెంకట్ నారాయణ, విజయ్ చౌదరి, రాయపాటి శ్రీను, వేణు, నవీన్ మోరంపూడి, రాయిని రామకృష్ణ, లోకేష్, బాలు, పృథ్వీ, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు, అభిమానికి హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేసారు నిర్వాహకులు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లను సందర్శించిన మెప్మా పీడీ స్వరూప రాణి





(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి)జూన్-11

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ మరియు 18వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి యూనిట్లను మెప్మా పీడీ స్వరూప రాణి సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా సభ్యులతో మాట్లాడి,వారి ఆదాయాభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. అనంతరం లోక్ కళ్యాణ్ మేళాలో భాగంగా నిర్వహించిన వారసంతలో వీధి విక్రయదారుల గుర్తింపు కార్యక్రమంలో పాల్గొని,వీధి విక్రయదారులకు రుణాలు సకాలంలో అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. తదుపరి రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పీఎస్),ఆఫీస్ బేరర్స్ (ఓబీఎస్)లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, సమావేశాల్లోనే బుక్స్ రాయాలని సూచించారు. సమాఖ్యల లెడ్జర్లు మరియు ఇతర రికార్డులను ప్రతి నెలా సమావేశాల్లో సక్రమంగా నమోదు చేసేలా సమాఖ్య అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యమైన“కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం”సాధనలో భాగంగా మహిళా క్యాంటీన్,భర్తన్ బ్యాంక్,విజయ డెయిరీ అవుట్‌లెట్ వంటి ఆదాయ వనరులను వచ్చే ఒక నెలలోపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి,సీఓ మంజుల, ఆర్‌పీలు,పట్టణ సమాఖ్యల ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# పంజాబ్‌లో జరిగే ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి ఈనెల 16న హాజరుకానున్న మద్దిశెట్టి సామేలు



సామాజిక తెలంగాణ జూన్ 11 సరోజినాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజినాపురంఎన్సీపీ పార్టీ - ఎన్డీఏ మహాకూటమి జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు (ఎన్వైసీ) , ఆంధ్రప్రదేశ్ ఒ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జి డా. మద్దిశెట్టి సామేలు ఈ నెల 16న పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి హాజరు కానున్నారు. ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్

# విద్యుత్ వ్యవస్థను దెబ్బతీసి రైతులకు నష్టం కలిగించిన దొంగల పై పోలీసుల ఉక్కుపాదం

**-ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్, ఆయిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు**

**- కె. శివరాం రెడ్డి, డీఎస్పీ నల్గొండ**



నల్లగొండ బ్యూరో, జూన్ 11 (సామాజిక తెలంగాణ)

జిల్లాలో ఇటీవల కాలంలో పెరుగుతున్న ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్, ఆయిల్, అల్యూమినియం వైర్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి పోలీసులు అప్రమత్తంగా నిఘా నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 డిసెంబర్ 2025 న ఉదయం సమయం లో నార్కట్‌పల్లిలోని కళ్యాణి స్టీల్ లిమిటెడ్ కంపెనీకి అడ్మిన్ ఇన్‌చార్జ్ గా పనిచేస్తున్న నెల్లుట్ల చందు కుమార్ తను పని చేస్తున్న కంపెనీలోని ట్రాన్స్ఫార్మర్లలో, 21 వేల లీటర్ల ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్, 220 కె.వి ట్రాన్స్ఫార్మర్ నుండి ఓ.ఎల్.టి.సి ఆన్ లోడ్ టాప్ చేంజర్ 3 హెచ్.వి, 3 ఎల్.వి కాపర్ ఎలిమెంట్స్, కాపర్ వైర్ పోయిందని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నార్కట్‌పల్లి ఎస్ఐ వివిధ సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో 10 జూన్ 2026 న నార్కట్‌పల్లి గ్రామ శివారులోని ఎన్.హెచ్ - 65 రోడ్డు పై రెడ్డయ్య ఫ్యాక్టరీ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మూడు బైక్‌లపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను ఆపి తనిఖీ చేశారు. బైక్‌లకు సంబంధించిన సరైన పత్రాలు చూపించకపోవడం తో పాటు, అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు పలు ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్, ఆయిల్, అల్యూమినియం వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. పట్టుబడిన వారిలో హైదరాబాద్ లోని బాలాపూర్ (బర్మా క్యాంప్) కు చెందిన ఏ.1 హమీద్ హుస్సేన్, హఫీజ్ బాబా నగర్ కు చెందిన ఏ.2. జహంగీర్ ఆలం, ఏ.3 నూర్ కాసిమ్, ఏ. 4. నూరుల్ అమీన్, ఏ.5. నూరుల్ ఆలం నిధితులుగా ఉన్నారు. నేరస్తులు సుమారు 12 సంవత్సరాల క్రితం బర్మా దేశం నుండి శరణార్థులుగా భారతదేశానికి వచ్చి, కొన్ని రోజులు ఢిల్లీలో ఉండి, ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌కు వచ్చి బాలాపూర్‌లోని రాయల్ కాలనీలో నివసిస్తూ రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారందరు కలిసి మద్యం సేవించేవారు. ఈ క్రమంలో వారందరికీ మంచి స్నేహబంధం ఏర్పడింది. వారు కూలీ పనులు చేయగా వచ్చిన డబ్బులు వారి కుటుంబ అవసరాలకు, వారి జల్సాలకు సరిపోకపోవడంతో, వారందరు కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని, ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ మెటీరియల్, ఆయిల్, అల్యూమినియం వైర్లను దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వారందరు కలిసి బైక్‌లపై మూసివేసిన కంపెనీలు, గ్రామాలకు దూరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి, రాత్రి సమయంలో గుర్తు తెలియని ఆటోలను అద్దెకు మాట్లాడుకుని వెళ్ళి, పానాలు, కట్టర్ల సహాయంతో ట్రాన్స్ఫార్మర్లను కట్ చేసి వాటిలోని ఆయిల్, కాపర్ వైర్, సంబంధిత వస్తువులను దొంగిలించి ఆటోలో తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకుని, వచ్చిన డబ్బులను అందరు సమానంగా పంచుకుని వాటిని వారి కుటుంబ అవసరాలకు, జల్సాలకు వినియోగించేవారని డి.ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల విచారణ లో 1.నార్కట్‌పల్లి పి. ఎస్ పరిధిలో - 21 వేల లీటర్ల ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్, 220 కె.వి ట్రాన్స్ఫార్మర్ నుండి ఓ.ఎల్.టి.సి ఆన్ లోడ్ టాప్ చేంజర్ 3 హెచ్.వి, 3 ఎల్.వి కాపర్ ఎలిమెంట్స్, కాపర్ వైర్, 2.మాడ్గులపల్లి పి.ఎస్ పరిధిలో - 200 లీటర్ల ఆయిల్, 3.మాడ్గులపల్లి పి.ఎస్ పరిధిలో - 50 లీటర్ల ఆయిల్,వైర్, 4. చిట్యాల పి.ఎస్ పరిధిలో -మోటార్లు, ఎలక్ట్రిక్ ఫ్యాన్లు, వైర్లు మొదలైనవి, 5. వేములపల్లి పి.ఎస్ పరిధిలో - కాపర్ వైర్, ఆయిల్, 6. వేములపల్లి పి.ఎస్ పరిధిలో - 200 లీటర్ల ఆయిల్, 7.వాడపల్లి పి.ఎస్ పరిధిలో - కాపర్ వైర్ మొదలైనవి, 8. వాడపల్లి పి.ఎస్ పరిధిలో - కాపర్ కాయిల్స్, ఆయిల్, 9. పోచంపల్లి పి.ఎస్ పరిధిలో - కాపర్ వైండింగ్, 10. యాదగిరిగుట్ట పి.ఎస్ పరిధిలో - కాపర్ వైర్, అల్యూమినియం, 11. రామన్నపేట పి.ఎస్ పరిధిలో-- ట్రాన్స్ఫార్మర్ ఆయిల్ 200 లీటర్లు, 12. భువనగిరి రూరల్ పి.ఎస్ పరిధిలో - ట్రాన్స్ఫార్మర్ అంతర్గత భాగాలకు సంబంధించిన మొత్తం 12 కేసులు బయటపడ్డాయని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7,71,000/- నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని, నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో ప్రవేశపెట్టడం జరుగుతుందని డి.ఎస్పీ తెలిపారు.

# సన్నరకం వరి విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలి: సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి





**- రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలి.**

దౌల్తాబాద్, జూన్ 11 (సామజిక తెలంగాణ )

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి సూచించారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులు, డీలర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు అధికంగా సాగు చేస్తున్న సన్నరకం వరి రకాల విత్తనాలను తగినంత పరిమాణంలో నిల్వ ఉంచాలని, రైతులకు అవసరమైన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీలర్లకు ఆదేశించారు. ప్రభుత్వం సన్నరకం వరి సాగును ప్రోత్సహిస్తున్నందున రైతుల్లో ఈ రకాల విత్తనాలపై డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాల సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్నరకం వరి విత్తనాల నిల్వలు తక్కువగా ఉన్న డీలర్లు లేదా అదనపు విత్తనాలు కావాలనుకునే డీలర్లకు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా కూడా విత్తనాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. డీలర్లు ముందస్తుగా తమ అవసరాలను తెలియజేస్తే సరిపడా విత్తనాలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల గురించి కూడా అవగాహన కల్పించారు. సన్నరకం వరి సాగు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సన్నరకం వరి సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న నాణ్యమైన బియ్యం ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు.

ఎరువుల విక్రయాలపై కూడా డీఏఓ ప్రత్యేకంగా దృష్టి సారించారు. యూరియా ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఐ-ఫర్ట్ (యాప్) ద్వారా మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లకు స్పష్టం చేశారు. యాప్ నమోదు లేకుండా యూరియా విక్రయాలు జరపరాదని హెచ్చరించారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, అదనపు ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల పట్టికలను స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, నకిలీ లేదా గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని సూచించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడం డీలర్ల బాధ్యత అని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే లైసెన్సులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని, విత్తనాలు, ఎరువుల కొరత లేదా అధిక ధరలపై రైతులు వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని డీఏఓ స్వరూపారాణి తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్,, మండల వ్యవసాయ సిబ్బంది, విత్తనాలు, ఎరువుల దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..**
**-మెదక్ ఖి ల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు .**
**-గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో**
**-మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా**
**-కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.**







మెదక్/ కొల్చారం, జూన్11( సామాజిక తెలంగాణ):- ప్రజాపాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులోఉంచుతామన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**








మెదక్/ కొల్చారం, జూన్ 11 (సామాజిక తెలంగాణ):- గురువారం శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువులు తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా ప్రయోజనాలు కాపాడాలి ఎమ్మెల్యే మాధవరం



కూకట్పల్లి సామాజిక తెలంగాణ. తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.. ప్రధానంగా అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులు ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇవ్వడం సోచినీయంగా ఉందని.. ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితవుపలికారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ఫ్లై ఓవర్లు ,అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణాలు, నాలాల అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండున్నర సంవత్సరాలైనా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని.. ఆనాడు చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు ..మూసీ నది ప్రక్షాళన అంటూ గత రెండున్నర ఏళ్ల నుంచి చెప్పడమే తప్ప కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని.. మహిళకు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా ఒక్క హామీ నిలబెట్టుకోలేకపోవడం. ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తుందని. రాబోయే రోజుల్లో ప్రజల చేత గట్టి బుద్ధి చెప్పించుకునే రోజు దగ్గరలోనే ఉందని మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు.. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి.. ధైర్యం లేక ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని స్థితిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో రాజీనామాలు చేసి తిరిగి గెలవాలని.. దీనికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.. రాబోయే రోజుల్లో ఇటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని ఆయన తెలిపారు.

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన గ్రీన్ వారియర్స్

**-డాక్టర్ టి సురేందర్,నరేందర్ రెడ్డి, లక్ష్మణస్వామి, రఫీ ఉద్దీన్.**



హైదరాబాద్, జూన్11, సామాజిక తెలంగాణ:- పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్జీఓ లతో రాష్ట్ర స్థాయి సమావేశం వరంగల్ జిల్లా హనుమకొండ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా గౌరవ అదనపు కలెక్టర్ వై వి గణేష్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఎన్జీఓ లకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ మొక్కను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు. ఆయన కార్యాలయంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను బహూకరించిన సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర, వనమాలి, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఇండియన్ ఐకాన్, స్వదేశీ భూషణ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సింహాచలం లక్ష్మణ స్వామి, రఫీ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలి

**-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



మంచిర్యాల జూన్ 11(సామాజిక తెలంగాణ): మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు,మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.గ్రంథాలయంలో త్రాగునీరు,విద్యుత్ సరఫరా,మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది

**-సింగిల్ విండో ఛైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**



(సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం/సామాజిక తెలంగాణ పత్రిక)జూన్-11 ఎల్లారెడ్డిపేట కేడీసీసీ బ్యాంకులో పనిచేస్తున్న సూపర్వైజర్ నరేష్ మరియు క్యాషియర్ రాహుల్ వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు శ్రీ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని పనిచేస్తేనే తగిన గుర్తింపు వస్తుందని అన్నారు ఉద్యోగులు ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ అయినవారు.అక్కడ కూడా మంచిగా విధులు నిర్వర్తించి తద్వారా మనకు తగిన గుర్తింపు వస్తుందని వారి యొక్క సేవలను కొనియాడుతూ పిఎసిఎస్ కు సంబంధించిన వ్యవహారాలలో చాలా చక్కగా విధులు నిర్వహించారని అన్నారు.వారు భవిష్యత్తులో కూడా మంచిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దామోదర్,సిబ్బంది సహకార సంఘాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో దూసుకుపోతున్న బిజ్వారం విద్యార్థిని శ్రీజ

**-విద్యార్థి శ్రీజను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంశా పత్రం అందజేసిన పాలమూరు మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్,**

**-జిల్లా విద్యాశాకాధిరి**









జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 11 : మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వి.కరుణాకర్ ( బాబు )పావని దంపతుల రెండవ తనయురాలు వి.శ్రీజ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల లో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసి చదువుతున్నది. వేసవికాలంలో సెలవుల నిమిత్తమై విద్యార్థిని విద్యార్థుల మెలకువలను,వారి ట్యాలెంట్ ను గుర్తిస్తూ,ప్రోత్సహించుటకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్ట్ అఫ్ క్రాఫ్ట్ టిటిసి 42 రోజుల పాటు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణలో కళాశాల ఆర్ట్స్ శిక్షకురాలు విమల గారి ప్రోత్సాహంతో విద్యార్థిని శ్రీజ పాల్గొని ఆర్ట్స్ పరంగా చిత్రలేఖనంలో తన వంతు పాత్ర పోషిస్తూ చూడముచ్చట గొలుపే విధంగా బొమ్మలను గీస్తూ మరేందరినో ఆకట్టుకుంటూ అబ్బుర పరుస్తున్నది.విద్యార్థి శ్రీజ ప్రతిభను గుర్తిస్తూ మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ జి.మమత,జిల్లా విద్యాశాఖ అధికారి గౌతమ్ కుమారి ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు.విద్యార్థి శ్రీజ భవిష్యత్తులో చిత్ర లేఖనంలో మరెన్నో బొమ్మలను గీస్తూ చిత్రలేఖనంలో గొప్ప ఆర్టిస్టుగా ఎదగాలని వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీజ మాట్లాడుతూ.. వేసవికాలం సందర్భంగా తమ ప్రతిభ పాటవాలను గుర్తించేందుకు ఆర్ట్స్ ఆఫ్ క్రాఫ్ట్ శిక్షణ శిబిరం మాకెంతో ఉపయోగపడిందని అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన ఆర్టిస్టుగా ఎదగాలన్నదే నా లక్ష్యమని అన్నారు.అందుకు ప్రోత్సహించిన మా కళాశాల ప్రిన్సిపల్ అదే విధంగా ఆర్ట్స్ శిక్షకురాలు సహకారం మరువలేనిదని అన్నారు.


## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్ఓ, బీఎల్ఏ లకు శిక్షణ

**-నేడు జైపూర్, కుందారం రైతువేదికల్లో కార్యక్రమం**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 11, సామాజిక తెలంగాణ: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు జైపూర్ మండల బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ), అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జైపూర్ తహశీల్దార్, సహాయ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారి కె. వనజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు, ఓటర్ల జాబితాను క్రమశిక్షణతో, సమర్ధవంతంగా తయారు చేసే విధానంపై అధికారులకు స్పష్టంగా అవగాహన కల్పిస్తామని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. 12 జూన్ 2026, శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జైపూర్ రైతువేదికలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కుందారం రైతువేదికలో ఈ శిక్షణ జరుగుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో మండల ప్రజాప్రతినిధులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాండేట్లు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు తప్పనిసరిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్ఓ, బీఎల్ఏ లకు శిక్షణ

**-నేడు జైపూర్, కుందారం రైతువేదికల్లో కార్యక్రమం**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 11, సామాజిక తెలంగాణ: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు జైపూర్ మండల బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ), అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జైపూర్ తహశీల్దార్, సహాయ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారి కె. వనజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు, ఓటర్ల జాబితాను క్రమశిక్షణతో, సమర్ధవంతంగా తయారు చేసే విధానంపై అధికారులకు స్పష్టంగా అవగాహన కల్పిస్తామని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. 12 జూన్ 2026, శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జైపూర్ రైతువేదికలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కుందారం రైతువేదికలో ఈ శిక్షణ జరుగుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో మండల ప్రజాప్రతినిధులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాండేట్లు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు తప్పనిసరిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

# అభివృద్ధిలో దూసుకుపోతున్న మెదక్

**-ఇందిరమ్మ ఇంటి కల సాకారం..**
**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..**
**-18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం**
**-20, 21వ వార్డుల్లో కొత్త బోర్ల ప్రారంభం**
**-ప్రజల అవసరాలే అభివృద్ధికి కొలమానం**
**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**





మెదక్, జూన్ 11( సామాజిక తెలంగాణ):- మెదక్ పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా, మరోవైపు 20, 21 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా కొత్త బోర్లను ప్రారంభించారు .తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు.గురువారం 18వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబంతో ఆనందాన్ని పంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 20, 21వ వార్డుల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి కొత్త బోర్ల తవ్వకాలకు చర్యలు చేపట్టారు. ప్రారంభించిన బోర్ల ద్వారా వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం, బోర్ల ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపుతున్న ప్రజాప్రతినిధిగా రోహిత్ రావు పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు. అభివృద్ధి పథంలో మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సంక్షేమం-అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్,కౌన్సిలర్లు రాజమణి, మన్సూరు, శశాంక్, తాహెర్, గౌస్ ఖురేషి, మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ నాయకులు భూపతి రాజ్ బొజ్జ పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**-మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో మెదక్ ఎస్పీ ఆదేశాలు**
**-సి సి టి ఎన్ ఎస్ డేటా నవీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు**
**-సైబర్ మోసాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి**
**-డయల్-100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి**
**-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**









మెదక్, జూన్ 11( సామాజిక తెలంగాణ):- మెదక్ జిల్లాలో నమోదవుతున్న వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, మిస్సింగ్ కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంతో చేపట్టి, అదృశ్యమైన వారి ఆచూకీ త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన గడువుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని పేర్కొన్నారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సి సి టి ఎన్ ఎస్ ) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సకాలంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రానున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసి ఎక్కువ సంఖ్యలో కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎన్‌సీఆర్‌పీ ( ఎన్ సి ఆర్ పి) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫేక్ నెంబర్ ప్లేట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందేలా ప్రతి కాల్‌ను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని ఎస్పీ సూచించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, సైదా, మహేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా డీఎస్సీడిఓగా గుర్రం సురేష్ బాధ్యతలు స్వీకరణ

**-స్వాగతం పలికిన మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ**




యాదాద్రి భువనగిరి, జూన్ 11(సామాజిక తెలంగాణ) షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ యాదాద్రి జిల్లా డీఎస్సీడిఓగా గుర్రం సురేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ, సూపరింటెండెంట్ మంగళంపల్లి జ్యోతిర్మయి, భువనగిరి ఏఎస్సీడిఓ సుమంత్, బీసీ వెల్ఫేర్ ఏబీసీడబ్ల్యూ ఓ సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. విజయ్, రామ్ చందర్, అనురూప, హెచ్‌డబ్ల్యూ ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ కే. ఆనంద్, నాగ సైదులు, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ నాయకుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుర్రం సురేష్‌కు పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన పరిచయ కార్యక్రమంలో ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఖాళీగా ఉన్న మూడు జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు.డీఎస్సీడిఓ గుర్రం సురేష్ మాట్లాడుతూ, పాలనాపరంగా పనులను వేగవంతం చేయాలని, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సేవలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు .

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభం

**-జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నూతన కలెక్టరేట్.**
**-కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం.**
**-మున్సిపల్,శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.**
**-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**





(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)జూన్-11

కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు,సాంకేతిక వసతులు,పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు .కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ,ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు,ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు.కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.జిల్లాను పరిశ్రమలు ,పర్యాటకం, విద్య,వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,స్థానిక ఎమ్మెల్యేలు ,ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,లా కాలేజీ,ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు.గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు,సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు.నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు.జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)డి.శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక మనిషిని,మనిషిలా చూసిందేలేదు

జూన్ 11, సామాజిక తెలంగాణ:

నాడైనా..ఈనాడైనా ఏ పార్టీ మనిషిని,మనిషిలా చూసిందేలేదు..!!"
నా భారతావనిలో భూములనీ ధనాన్ని,ఆస్తులనే ప్రేమిస్తారు కానీ,...!!
దళితుల ఆకలి కేకలను, ప్రేమించిన పార్టీలు లేవు..!!
దళితమానాలను చేరిచిన పార్టీలే నున్నాయి,..!!
అంటరాని జీవితాలలో..!!"
వెలుగు నింపే పార్టీలు ఎన్నడూ లేవు..!!
ఇక రానేరావు..!!
నేడు ప్రభుత్వాలు ప్రజలను ప్రేమించడం మానేసి ఏనాడోయింది..!!
ఏ పార్టీ అవతరించిన ప్రజల శరీరాలను వాడుకోనికే..!!
యే ప్రభుత్వ0 వచ్చినగానీ,..!!!
నా దేశంలో....తల్లి తనబిడ్డకి రొమ్ముపాలే ఇయనికే స్వేచ్ఛలేకుండపోయే..!!
నాడు రాజులు,రారాజులు
కవుల పంచతంత్ర కథలతో..!!
నీతినిబోధిస్తే రాజులు మారారు
రారాజులు మారారు..!!
నేడు నా దేశం అల్లకల్లోలమైతే చూసి భరించలేక,..!!
గొంతెత్తి ప్రశ్నిస్తే
ఆ గొంతును నులిమేయడం పెద్దపార్టీలకే తెలుసు..!!
ఆనాడైనా ఈనాడైనా,.. ఇక ఏనాడైనా..!!
పేదల అవసరాలనైనా,ఉద్యోగాలనైనా సామాన్య బతుకులనైనా...!!
కాసులతోనే కొలుస్తారు
ఈ తరం పార్టీలు..!!
గందుకే నా దేశం అంటరానిదయింది
నా దేశ0లో చీడపురుగులను ఏరడానికి...!!"
బొ ద్దిం క నే . . ! ! బాం బు ల ను విసురుతుంది..!"
జాగ్రత్త ద్రోహుల్లారా ఇక కాసుకోండి ఖబర్దార్..!!
ఈ దేశంలో అందరూ సమానులే..!!
మన రాజ్యాంగం..!!!
మన దేశంలో,
మన బతుకులల్లో వెలుగు నింపనీకే ఏర్పాటుచేసింది..!!



అనిల్ కుమార్
ఎం.ఏ తెలుగు
పాలమూరు విశ్వవిద్యాలయం

# అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు - దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో అన్నపూర్ణ స్కీమ్ ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ దీ=చా అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ





అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రామచంద్రయ్య తో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త,స్థానిక నాయకులు మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు , ఎడ్ల ప్రభాకర్,దారం సతీష్ గుప్తా,దండు కుమార్,ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి,నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్,సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్ కోరపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు


# ఉన్నత విద్య ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జర్మనీ భాష శిక్షణ తరగతులను సందర్శించిన..**
**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ..**



మందమర్రి జూన్ 11: (సామాజిక తెలంగాణ):

మందమర్రిలో టామ్ కామ్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న జర్మనీ భాషా శిక్షణ కార్యక్రమాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ తో పాటు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ మరియు రాష్ట్ర రైతు సమితి చైర్మన్ అవినాష్, మందమర్రి సింగరేణి ఏరియా జిఎం రాధాకృష్ణ పాల్గొని శిక్షణ తరగతులను పరిశీలించారు.శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, యువత విదేశీ భాషలపై పట్టు సాధించి జర్మనీతో పాటు ఇతర దేశాల్లో ఉన్నత విద్య,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భాషా నైపుణ్యాలను పెంపొందించుకుని విదేశాల్లో స్థిరపడేందుకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం తమ వంతుగా ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ జర్మనీ భాషా శిక్షణ కార్యక్రమాన్ని యువతకు అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని, సింగరేణి సంస్థ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా అమలయ్యేలా కీలక పాత్ర పోషించారని ఎంపీ వంశీకృష్ణ కొనియాడారు. యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పించాలనే దృక్పథంతో మంత్రి వివేక్ వెంకటస్వామి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సింగరేణి సహకారంతో నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, మరింత మంది యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పతకాలు సాధించిన జేఎన్టీయూహెచ్ క్రీడాకారిణులకు ఘన సన్మానం




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

జేఎన్‌టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ మరియు రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు గెలుచుకున్న క్రీడాకారులను సత్కరించారు. కరీంనగర్‌లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థిని కుమారి రంగూ విరించి స్వప్నిక, 2026 జూన్ 03 నుండి 08 వరకు చెన్నైలోని హిందుస్థాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరఫున ప్రాతినిధ్యం వహించారు. ఆమె జేఎన్‌టీయూహెచ్ చరిత్రలో 84 కేజీల మహిళల పవర్‌లిఫ్టింగ్ విభాగంలో మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. జేఎన్‌టీయూహెచ్‌లోని యూసీఈఎస్‌టీహెచ్ సీఎస్‌ఈ మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి బత్తుల సంజన, 2026 మే 23 నుండి 25 వరకు భోపాల్‌లోని మానసరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. పతక విజేతలను అభినందిస్తూ, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జేఎన్‌టీయూహెచ్‌కు గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం తన క్రీడాకారులకు సాధ్యమైనంత మద్దతు, ప్రోత్సాహాన్ని అందిస్తూనే ఉంటుందని, వారు మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయపడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్. ఎస్. దిలీప్ హాజరయ్యారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నల్లగొండ అశోక్, ఎస్‌వీఈఎస్ సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, పవర్‌లిఫ్టింగ్ కోచ్ శ్రీ కౌశిక్ మరియు టీమ్ మేనేజర్ శ్రీ ఎస్. దామోదర్ అథ్లెట్లను వారి అద్భుత విజయాలకు అభినందించారు.

## నల్లెల గ్రామంలో పలువురిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్




**కురవి , జూన్ 11(సామాజిక తెలంగాణ)**
డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంలోని నల్లెల గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన సూరయ్య సతీమణి ఉప్పలమ్మ కాలుకు శస్త్రచికిత్స చేయించుకోవడంతో నేడు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అలాగే గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవల ఇంటికి చేరుకున్న పోతుగంటి శ్రీనివాస్ చారి గారిని, పక్షవాతానికి గురైన కయ్యల సత్యం గారిని వారి నివాసాల్లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మరణించిన బండి వీరన్న, పొద్దుటూరి వెంకన్న మరియు వీఆర్ఏ సయ్యద్ హుస్సేన్ సతీమణి జనిబీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్, పల్ల వెంకట్రాం, నరసింహారెడ్డి, పల్ల సత్తిరెడ్డి, బండి దీపక్ గౌడ్, ఉప సర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి, వార్డు సభ్యుడు ఎడ్ల ఉప్పలయ్య, అంబటి కర్ణాకర్, ధర్మారపు పుష్ప, తోట రాములు, కొండలరావు తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్

**-ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చు**

**-గ్రామ పాలకవర్గం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.**







**ఎలిగేడు, జూన్ 11 (సామాజిక తెలంగాణ)**
ఎలిగేడు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉన్ని కేంద్రం ఆవరణలో దశాబ్దాల క్రితం వాటర్ ట్యాంక్ ను నిర్మించారు. ఇప్పుడు ఆ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుని కూలడానికి సిద్ధంగా ఉంది. పిల్లర్లు పగుళ్లు పట్టి, ట్యాంక్ స్లాబ్ పెచ్చులూడి పడుతూ ఇనుప చువ్వలు తేలి దర్శనమిస్తుంది. వర్షానికి పెచ్చులూడి పడుతున్నాయి. ట్యాంక్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో గ్రామంలో యువత ఆటలు ఆడుతూ ఉంటారు. మరో పక్కన నివాస గృహాలు ఉన్నాయి. దాంతో ట్యాంక్ ఎప్పుడు కులుతుందోనని భయాందోళనతో బిక్కుబిక్కుమని గడుపుతున్నారు. ప్రమాదం జరగకముందే గ్రామ పాలకవర్గం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిరుపయోగంగా శిథిలావస్థకు చేరుకున్న ట్యాంక్‌ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు .

**సర్పంచ్ ప్రవీణ్ ఎలిగేడు**
అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా వాటర్ ట్యాంక్ ను తొలగిస్తాం. ఎంపీడీవో భాస్కర్ రావు ఎలిగేడు అధికారులను ఆదేశిస్తాం శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించేందుకు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ కి ఆదేశాలు జారీ చేస్తాం. ఏఈ పరిశీలించి ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం .

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన గుండాల గ్రామ ప్రజాప్రతినిధులు



**వెల్దండ, జూన్ 11 (సామాజిక తెలంగాణ)**
వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు , సర్పంచుల .సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిను గ్రామ ప్రజాప్రతినిధులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా గ్రామ సమస్యలను వివరించిన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన సర్పంచులందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేష్ యాదవ్, డిప్యూటీ సర్పంచ్ కొమ్ము లింగం, వార్డు సభ్యులు విజయ్ కుమార్, ఏకుల పార్వతమ్మ, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, కమిటీ సభ్యులు కొమ్ము లింగం తదితరులు పాల్గొన్నారు

# అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి

**-రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల జూన్ 11,(సామాజిక తెలంగాణ)**
అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని చెన్నూర్ అటవీ రేంజ్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి,అటవీ డివిజన్ అధికారి, గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం కొరకు అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలోని మొసళ్ళ పార్క్,ఇతర ప్రాంతాలను పర్యాటకుల కొరకు తీర్చిదిద్దాలని,తద్వారా పర్యాటక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.గత సంవత్సరం కంటే ఈసారి అధిక దిగుబడి వచ్చిందని, దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిర్ణీత తేది కంటే ముందుగానే లారీలు, హమాలి సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లు, 2వ విడతలో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని,రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి ఇండ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. 10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మంది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**
అటవీ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని,జిల్లాలో కమ్యూనిటీ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు.అడవి పై ఆధారపడి జీవిస్తున్న ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా జంగల్ సఫారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, బటర్ల్లై పార్క్ ను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కొనసాగుతున్న జర్మన్ భాషా శిక్షణ తరగతులను ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్, అధికారులతో కలిసి సందర్శించి తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన నాలాలు అంతర్గత మురుగు కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**-వర్షాకాల ముందస్తు సన్నద్ధత,పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి పలు కీలక సూచనలు.**

**-మేయర్ కొలగాని శ్రీనివాస్.**




**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)జూన్-11**
కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శానిటేషన్ వింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని వర్షాకాల ముందస్తు సన్నద్ధత,పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.నగరంలోని ప్రధాన నాలాలు,అంతర్గత మురుగు కాలువలలో పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో వర్షాలకు నీరు నిలిచిన లోతట్టు ప్రాంతాలను గుర్తించి,అవసరమైన చోట శాశ్వత లేదా తాత్కాలిక మోటార్ పంపులను సిద్ధంగా ఉంచాలని సూచించారు.జేసీబీలు, పూడికతీత యంత్రాల లభ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు .మార్కెట్లు, ప్రధాన కూడళ్లు, వాణిజ్య ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు, జవాన్లు,సూపర్‌వైజర్ల బయోమెట్రిక్ హాజరును కచ్చితంగా అమలు చేయాలని, వారికి గ్లోవ్స్, మాస్కులు ,బూట్లు, రెయిన్‌కోట్లు వంటి రక్షణ పరికరాలను సకాలంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లను మరింత విస్తృతంగా నిర్వహించాలని,నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం,గంబూసియా చేపలను వదలడం వంటి చర్యలను చేపట్టాలని సూచించారు.నగరంలోని అన్ని డివిజన్లలో వారానికొకసారి ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వ్యాధి ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.భారీ వర్షాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వార్డు,సర్కిల్ స్థాయిలో 'మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్' ఏర్పాటు చేయాలని,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు .అదేవిధంగా శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఐదు డివిజన్లలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.నగరాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి అధికారి,సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ వింగ్ సిబ్బంది, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు .

## గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన ఉప్పల వెంకటేశ్

**వెల్దండ, జూన్ 11 (సామాజిక తెలంగాణ)**
వెల్దండ మండల పరిధిలోని సిలోని బండతండా, పోచమ్మతండా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి సమస్యలపై చర్చించేందుకు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా,



ఉప్పల వెంకటేశ్ సానుకూలంగా స్పందించారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రాత్లావత్ లచ్చిరాం, తుకారం, మల్లేష్, రాంలాల్, వినోద్, సురేష్, కిరణ్, శ్రీను, చందర్, మున్నా, అజిలాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్, జగన్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నాం

# బృహత్ సంకల్పంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి కుటుంబం నిర్మిస్తున్న ఆలయం

**-ఆలయ రాజగోపురపు మహద్వారానికి గడపనమర్చిన శుభవేళ.**

**-వేదమంత్రాల ఘోష, ఆధ్యాత్మిక శోభతో పులకించిన కొండ పరిసరాలు .**



ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 11
మల్ రెడ్డి రంగారెడ్డి గారి బృహత్ సంకల్పంతో వారి స్వగ్రామంలో రూపుదిద్దుకుంటున్న "శ్రీ వేంకటేశ్వరస్వామి అభిషేకానందాలయం" నిర్మాణంలో మరొక ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఈ ఆలయ నిర్మాణంలో భాగంగా, గురువారం రాజగోపురానికి 'గడప ప్రతిష్ఠ' మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి దంపతులు, మల్ రెడ్డి యాదిరెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి గణపతిపూజ, విశ్వక్షేణ ఆరాధన అనంతరం, నవధాన్యాలు, నవరత్నాలతో యంత్ర ప్రతిష్ఠాపన జరిగింది. అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన మల్ రెడ్డి కుటుంబసభ్యులు... స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గడప ప్రతిష్ఠ వేళ ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది ..

**తిరుమల శ్రీవారి సన్నిధి తరహాలో నిర్మాణం.**

తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధిగాంచే కట్టడంగా. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "శ్రీ వేంకటేశ్వరస్వామి అభిషేకానందాలయం" తిరుమల శ్రీవారి సంపూర్ణ ఆలయం తరహాలో విష్ణుమూర్తి సేనాధివాసంలో ఉన్నట్టుగా రూపుదిద్దుకుంటోంది. స్వామివారి ముఖభాగం గర్భాలయంలో, గళం అంత్రాలయంలో, వక్షస్థలం ఉండే అర్ధమండపం, నాభిస్థానానికి మహామండపం, లింగభాగంలో ధ్వజస్తంభం, స్వామివారి పాదాలుండే చోట రాజగోపురం ఇలా... సంపూర్ణాలయం మల్ రెడ్డి రంగారెడ్డి సంకల్పంతో నిర్మితమవుతోంది. రాజగోపురం తదనంతరం, కింది భాగంలో విష్ణుమూర్తికి నమస్కరిస్తున్న ఆంజనేయస్వామి ఆలయం, ప్రధానద్వారం వద్ద గణపతి ఆలయాల నిర్మాణం జరగనుంది. నైరుతి దిశగా లక్ష్మీదేవి, వాయువ్యంలో గోదాదేవి ఆలయాలు నిర్మించనున్నారు .

# భారత రాష్ట్ర సమితిలో భారీ చేరికలు



కల్వకుర్తి, జూన్ 11 (సామాజిక తెలంగాణ)
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. విద్యార్థి సంఘాల నుంచి పలువురు నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల ఆకర్షణతో గులాబీ కండువా కప్పించుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన పాలనలో రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి, నేడు మాట తప్పి ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు తగ్గాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తూ తిరిగి బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, జిల్లా నాయకులు నాగులు నాయక్, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, వెల్దండ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, ఉప సర్పంచ్ నర్సింహా, కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్ సైదులు, మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, నాయకులు షాహిద్, తిరుపతి రెడ్డి, శేఖర్, మక్రం, సురేష్, అంజినాయక్, అంజిమాస్టార్, ప్రవీన్, రమేష్, శంకర్ నాయక్, జంగిలి ప్రవీణ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**-మెదక్ జిల్లా ఉద్యమకారుల సమన్వయ కమిటీ పిలుపు**



మెదక్, జూన్ 11 ((సామాజిక తెలంగాణ)
తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని మెదక్ జిల్లా ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమన్వయకర్తలు బి. కొండల్ రెడ్డి, సడమెలా యాదగిరి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరిగిన సమావేశంలో మెదక్, హవేలీ ఘనపూర్, వెల్దుర్తి, రామయంపేట, శంకరంపేట, కొల్చారం, పాపన్నపేట మండలాల ఉద్యమకారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా ఉద్యమకారులను గుర్తించడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, ప్రస్తుత ప్రభుత్వం అయినా ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన వారందరినీ గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయాలని, ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ కార్మికులను ఉద్యమకారులుగా గుర్తించాలని తీర్మానించారు. జర్నలిస్టులను గుర్తించి తగిన న్యాయం చేయాలని, ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, 1969 ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ గుర్తించి న్యాయం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో భూపాల్ రెడ్డి, జెల్లా సుధాకర్, మేడిశెట్టి శ్యామ్ రావు, మల్లికార్జున గౌడ్, మామిండ్ల ఆంజనేయులు, కిరణ్ గౌడ్, శ్రీకాంత్, రూపేష్, యాదవ్, మనోహర్, శివాజీ, రఘు, ఏ. రాధాకిషన్, డి. జీవరత్నం, కే. బాగయ్య, పి. శ్రీనివాస్ రెడ్డి, పృథ్వీరాజ్ గౌడ్, వెంకటరమణ, జగదీష్ చంద్ర, దేవయ్య, బి. ముత్యాలు, సంగయ్య, యాదగిరి, కంది శ్రీనివాస్ రెడ్డి, బొందుగుల నాగరాజు, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, సుధాకర్, ఫజల్ అహ్మద్, మల్లారెడ్డి, చల్ల రవీందర్, భీమరి శ్రీనివాస్, గట్టేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం

**-విద్యార్థుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టి**



మెదక్, జూన్ 11 (సామాజిక తెలంగాణ)
రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించింది. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి మాట్లాడుతూ, 2026--27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లోనూ విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రవేశాలు పొందుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని ఆమె సూచించారు. జిల్లాలో అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు, జూన్ 11(సామాజిక తెలంగాణ)
పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో గురువారం మండలానికి సంబంధించిన 180మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడబిడ్డ పెళ్లికి అసరాగా నిలిచిచేందుకు రూ. 1 లక్ష అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు, ఉచిత కరెంట్, సన్నబియ్యం అందించడం ద్వారా పేదలకు మేలు చేశామన్నారు. గత పదేళ్లలో ఎక్కడా ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వంలో ఊరూరా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, తహసిల్దార్ జయశ్రీ, ఎంపిడిఓ సుజాత, ఏంఈఓ రాజేశ్వరి, సర్పంచ్ రాయికంటి బిక్షపతి, మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, దోకూరి ప్రభాకర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుమన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బాలాజీ తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో నిరసన



ఆమనగల్లు, జూన్ 11(సామాజిక తెలంగాణ)
కడ్తాల్ మండల కేంద్రంలో శ్రీ బాలాజీ తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనం వద్ద గురువారం ధర్నా, నిరసన చేపట్టారు. ఇంటి నిర్మాణ దారులు మరియు భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, పెరిగిన సెంట్రింగ్ మరియు కూలీల ధరలకు, తాము నష్టపోతున్నామంటూ సంఘం నాయకులు వాపోయారు. కాంట్రాక్టర్లు, నూతనంగా నిర్మిస్తున్న ఇంటి యాజమాన్యులకు, వారికి ఇస్తున్న ధరలకు తాము నష్టపోతున్నామని తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపట్టే యజమాన్యులు తమ యొక్క ధరలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తాపీ మేస్త్రీల సంఘాల ఆధ్వర్యంలో నిర్మాణ పనులను నిలిపి పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో. చంద్రయ్య, శ్రీరాము, వెంకటేష్ జంగయ్య, శ్రీను, బాబు, మల్లేష్, కోటయ్య, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే కాంగ్రెస్ లోకి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, జూన్ 11 (సామాజిక తెలంగాణ)
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి గ్రామానికి చెందిన కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి ఉప్పెనమోని తిరుపతయ్య గురువారం కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కసిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, సర్పంచ్ రాయికంటి బిక్షపతి, మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుమన్ గౌడ్, శేఖర్ గౌడ్, రాజేందర్ నాయక్ తదితరులు ఉన్నారు .

## శ్యామ్ కిషోర్‌ను పరామర్శించిన మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ



నల్గొండ, జూన్ 11(సామాజిక తెలంగాణ)
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నల్గొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్యామ్ కిషోర్ ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యారు. నిమ్స్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణతో పాటు సంఘ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ, అసోసియేషన్ అండగా ఉంటుందని, కలత చెందవద్దని, అధికారులతో మాట్లాడి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్, నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ కె. లత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపూడి జైపాల్, గౌరవ సలహాదారు సూర్యాపేట సూపరింటెండెంట్ జి. సుధీర్, కార్పొరేషన్ సూపరింటెండెంట్ కే. గోవర్ధన్ రెడ్డి, హెల్త్ పై ఎండి చలపతిరావు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు .

## నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విరుద్ధం

- డైరెక్టర్ అజీమ్



ఆమనగల్లు, జూన్ 11(సామాజిక తెలంగాణ)
మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషనన్ ను తిరస్కరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అజీమ్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఆమెపై ఎలాంటి కేసులు లేవని, బీజేపీ రాజకీయ కుట్రలతోనే వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై న్యాయం జరిగే వరకు న్యాయస్థానాల్లో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష గొంతులను పరిపాలనా ప్రక్రియల ద్వారా అడ్డుకునే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలని, రాజ్యసభలో ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలిచేవారన్నారు.

# తోటలు పరిశీలిస్తున్న ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్

- రైతులు అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటపై దృష్టి సారించాలి
-ఎలిగేడు మండలంలో ఆయిల్‌పామ్ తోటలను సందర్శించిన జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమలశాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్



ఎలిగేడు, జూన్ 11 సామాజిక తెలంగాణ)
ఆయిల్‌పామ్ సాగు దీర్ఘకాలికంగా స్థిరమైన అధిక ఆదాయం అందించే వాణిజ్య పంటగా రైతులకు మంచి భవిష్యత్తును కల్పిస్తుందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమలశాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ అన్నారు. ఎలిగేడు మండలంలోని లోకపేట గ్రామంలో ఆయిల్‌పామ్ తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులతో సమావేశమయ్యారు. రైతు వావిలాల రాజేశ్వరరావు 2022--23 సంవత్సరంలో 31 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టగా, అందులో 19 ఎకరాలు ఇప్పటికే కోత దశకు చేరుకున్నాయి. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం వంటి అంశాలను పరిశీలించారు. మొదటి కోతలో ఎకరాకు సుమారు మూడు టన్నుల తాజా పండ్ల గుత్తులు దిగుబడి లభించే అవకాశం ఉందని, ప్రస్తుతం టన్ను ధర రూ. 2,852 ఉండడంతో రైతులకు మొదటి కోతలోనే ఎకరాకు సుమారు రూ. 1.5 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కోత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు .రైతు అనుసరిస్తున్న శాస్త్రీయ సాగు పద్ధతులను అభినందిస్తూ, జిల్లాలోని రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపి విస్తీర్ణాన్ని మరింత పెంచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్‌కేం ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశు కల్యాంకర్, సాంకేతిక ఉద్యాన అధికారి సుంక మహేష్, ఉద్యాన విస్తరణ అధికారులు రాము, మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్. అభిలాష్, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది సీఎం రేవంత్ గారూ ఎఐవైఎఫ్

-ఖాళీ పోస్టులు ప్రభుత్వంలో. నిరాశ నిరుద్యోగ యువతలో
-ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం అంటే పాఠశాలలను మూసివేయడమా
-ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి - శాశ్వత నియామకాలు చేపట్టాలి
-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా, పోలీసులతో వాగ్వాదం, అరెస్ట్, శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు
-అనంతరం సొంత పోచీకత్తుపై అరెస్ట్ చేసిన నేతలను విడుదల చేశారు
-కల్లూరు ధర్మేంద్ర ఏఐవైఎఫ్
-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






నాగారం, జూన్ 11:-(సామాజిక తెలంగాణ)
తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం మాత్రం హామీలు, ప్రకటనలతో కాలయాపన చేస్తోందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత సరికాదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా విమర్శించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఛలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ పేరుతో గురువారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇప్పటికీ రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉన్న భారీ ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయడంలో విఫలమైందన్నారు . యువతకు ఉద్యోగాలపై ఆశలు చూపించి, ఇప్పుడు నియామకాల విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని వారు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు . పోలీస్ శాఖలో సుమారు 12,000 పోస్టులు, వైద్య ఆరోగ్య శాఖలో 10,000కు పైగా పోస్టులు, గ్రామ పాలన మరియు రెవెన్యూ శాఖలో 10,954 గ్రామ పాలన అధికారి పోస్టులు, మహిళా శిశు సంక్షేమ శాఖలో 14,236 అంగన్‌వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఇంజనీరింగ్ శాఖల్లో (రోడ్లు భవనాల, ఇరిగేషన్, పంచాయతీరాజ్) 2,500--3,000 పోస్టులు, టిఎస్ఆర్టిసి లో 3,038 పోస్టులు, దేవాదాయ శాఖలో 190 ఈవో పోస్టులు, వ్యవసాయ శాఖలో సుమారు 148 పోస్టులు, అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర పోస్టులు, సచివాలయం, ఆర్థిక, న్యాయ మరియు ఇతర శాఖల్లో 7,000-8,000 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివిధ నివేదికలు సూచిస్తున్నాయన్నారు. ఇటీవల టీజీపీస్సీసీ (తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్) ద్వారా కొన్ని నియామక నోటిఫికేషన్లు విడుదల కావడం స్వాగతించదగిన విషయమే అయినప్పటికీ, అవి రాష్ట్రంలోని మొత్తం ఖాళీలతో పోలిస్తే చాలా స్వల్పమని వారు దుయ్యాబట్టారు. అటవీ శాఖలో 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు, రోడ్లు-భవనాల శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలిలో 290 ఇంజనీరింగ్ పోస్టులు, విద్యా శాఖలతో 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు వెలువడ్డాయని, ప్రభుత్వం శాఖల వారీగా మొత్తం మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీ పోస్టుల వివరాలను ప్రజలకు వెల్లడించకుండా వాస్తవాలను దాచిపెడుతోందనే అనుమానం కలుగుతోందన్నారు. అందుకే రాష్ట్రంలోని అన్ని శాఖలపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు . ప్రభుత్వ విద్యారంగం కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, నిధుల కొరత కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడుతుండగా, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరిట విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికావని, 27వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను 4,000 సమీకృత పాఠశాలలుగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకోవైపు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్య హక్కు అయినప్పటికీ, విద్యార్థులు అప్పులు చేసి చదువుకునే పరిస్థితిని ప్రభుత్వాలు సృష్టిస్తున్నాయన్నారు. ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా కాంట్రాక్టు విధానాలతో నెట్టుకొస్తే ప్రజా సేవల నాణ్యత దెబ్బతింటుందని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపట్టడం తప్ప మరో మార్గం ఉండదని వారు హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, గిరిబాబు, శివకుమార్, వికాస్ రెడ్డి, ప్రీతం, సుదర్శన్, భరత్, నర్సింహా, మధు, చందు, శ్రీకాంత్, మురళి, ఇస్మాయిల్, ఫరుక్ లతో పాటు 50మంది యువత,నిరుద్యోగులు పాల్గొన్నారు. అనంతరం, అరెస్ట్ కాబడిన నేతలను సీపీఐ శామీర్ పేట్ మండల కార్యదర్శి డీజీ. నరేంద్ర ప్రసాద్ పరామర్శించి, సంఘీభావం తెలిపారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com